

భాష్యం విద్యార్థి భవితేజన్ రెడ్డి కి నేషనల్ స్థాయిలో గుర్తింపు

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అభినందనలు తెలిపారు


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 08 ఆగష్టు 2025


### రైతుల నుండి బొప్పాయి

## కిలో 9 రూపాయలకు కొనాల్సిందే

**రాజంపేట సబ్ కలెక్టర్ భావన**



వ్యాపారులు, రైతుల సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ భావన

**రాజంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త**

బొప్పాయి రైతుల నుండి బొప్పాయి కిలో తొమ్మిది రూపాయలకు తగ్గకుండా కొనాలని అంతకు తక్కువగా రైతుల నుండి కొంటె వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్. భావన హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ భావన,రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని, కోడూరు తాసిల్దారు అమర్నాథ్ లతో కలిసిబొప్పాయి రైతుల సమస్యలపై వ్యాపారస్తులు దళారులు, సరఫరా దారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1న జిల్లా కలెక్టర్ బొప్పాయి వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించి ఆగస్టు 6 నుండి బొప్పాయి కిలో పది రూపాయలకు తగ్గకుండా కొనే విధంగా ఒప్పించడం జరిగిందన్నారు. అయితే బొప్పాయి వ్యాపారస్తులు దళారులు తదితరులు కిలో 8 రూపాయలకు తగ్గించి కొంటున్నారని ఇది రైతులకు చాలా నష్టదాయకంగా ఉంటుందన్నారు. బొప్పాయి కిలో 9 రూపాయలకు తగ్గకుండా కొనాలని అలా కొనకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టుల దగ్గర వీఆర్వో ,విహెచ్ఓ ట్రాన్స్పోర్ట్ శాఖ సిబ్బంది తదితరులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి లారీలలో వెళ్లే బొప్పాయి 9 రూపాయలకు తగ్గకుండా కొంటున్నారో లేదో తనిఖీ నిర్వహించి పంపాలని రాజంపేట పోలీస్, తహసిల్దార్, తదితర అధికారులను ఆదేశించారు.

### పి4 విధానాన్ని అధికారులు

# ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

**కడప కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

జిల్లాలో పీ4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్, దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శ4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67 పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలు వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు. డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, శ4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు వంటి అంశాలపై



అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హజరతయ్య,పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట జడ్పీటిసిగా సేవకుడు కావాలా...

## దోచుకునే వారు కావాలా...?

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు**



విలేకరుల సమావేశంలో జగన్ రాజు, శాప్ చైర్మన్ రవి నాయుడు, దీపక్ రెడ్డి

**రాజంపేట, ఆగస్టు7 ప్రభాతవార్త**

ఒంటిమిట్ట జడ్పీటిసిగా సేవకుడు కావాలా,,దోపిడిదారుడు కావాలా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జమతి జగన్మోహన్రాజు కోరారు. టిడిపి కి ఓటు వేస్తే అభివృద్ధి సంక్షేమం, వైసీపీకి ఓటు వేస్తే మునిగిపోతుందని పేర్కొన్నారు. జ్వరం ఒంటిమిట్టలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి జోన్4 ఇంచార్జ్ దీపక్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ ఒంటిమిట్ట జడ్పీటిసిగా మీకు సేవ చేసేవారు కావాలా లేక దోపిడీదారులు భూ కబ్జాదారులు కావాలో ఒంటిమిట్ట మండల ప్రజలు తెలుసుకోవాలని, ఇప్పటికే కోట్ల రూపాయల అవినీతితో అవినీతి తిమింగలం గా మారిన వైసీపీ అభ్యర్థి కి ఓటు వేయడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని అన్నారు. మరింత దోచుకోవడం తప్ప మండల ప్రజలకు మేలు జరగదని, అదే టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. దీపక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఒంటిమిట్ట మండలానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. ఒంటిమిట్టని ఆంధ్ర భద్రాద్రిగా నిర్ణయించింది, సోమశిల బ్యాక్ వాటర్ ఒంటిమిట్ట చెరువుకి శ్రీరామ ఎత్తిపోతల ద్వారా రైతాంగానికి త్రాగునీరు నింపింది, ఒంటిమిట్ట అభివృద్ధికి పాటుపడింది చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అని, ఒంటిమిట్టకు అన్ని విధాల అండగా ఉండి అభివృద్ధికి తోడ్పడే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్రఖాదీ , చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ ,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహిద్ హుస్సేన్, రాజంపేట జనసేన నాయకులు శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి నుంచి తప్పించుకు నేందుకే లేనిపోని ఆరోపణలు

**జగన్ మెప్పుకోసం రెచ్చ గొడుతున్న రాచమల్లు,సతీష్**

**ఒక్క ఓటరునైన బెదిరించి నట్టు చూపించగలరా**

**ఇంటికి పిలిపించుకొని దాడులు చేస్తున్న వైకాపా నాయకులు**

**ర్యాలీగా వచ్చి పోలీస్ అధికారిపై బెదిరించింది మీరు కాదా**

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల, ఆగస్ట్ 7, ప్రభాత వార్త :**

పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో ఓటమి నుంచి తప్పించుకునేందుకే పోలిసుల పైన ప్రభుత్వం పైన వైకాపా నాయకులు లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారు అని టీడీపీ వైపు తిరుగుతున్నారు అని రాజా అనే వ్యక్తిని ఇంటికి పిలిపించుకొని ఈ కొత్తపల్లి వైకాపా నాయకుడు బాల గండిరెడ్డి దాడీ చేసి బెదిరిస్తున్నది మీరు అని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా జడ్పిటిసిపి ఎన్నికల్లో వైసీపీ నాయకులు వివరిస్తున్న తీరు విచిత్రంగా ఉందని వారు వ్యవహార శైలి ప్రవర్తన చూస్తే ప్రభుత్వం మీద పోలీసుల మీద నెపంవేసి ఎన్నికలనుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లుందన్నారు. పులివెందులలో అరాచకాలు దౌర్జనలు చేస్తున్నది వైకాపా వారిని అందుకు నిదర్శనం ఈ కొత్త పొల్లు జరిగిన సంఘటన అన్నారు. పోలీసులు ప్రచారాన్ని నిర్వహించుకోవ దానికి పార్టీలకు విధివిధానాలు ఏర్పాటు చేసి ఏ ఊరిలో ఎవరు చేసుకోవాలో అనుమతులు ఇచ్చారని కానీ బుధవారం నల్లగొండ వారి పల్లి లో వైకాపా నాయకులు రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు అనుమతి లేకుండా ప్రవేశించి అక్కడ టిడిపి కి ఎలా మద్దతిస్తారో తర్వాత జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రెచ్చగొట్టే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని దీనితో తెదేపా కార్యకర్తలు తెదేప నాయకులు ఫోన్ చేయడంతో అక్కడికి వెళ్లి ఎందుకు బెదిరిస్తున్నారని అడిగినందుకు కార్యకర్తపై దాడి చేశారని దీనితో ఇరువు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఇందులో ఇరువురి పార్టీల వారికి గాయాల య్యాయి అన్నారు. పోలీసుల అనుమతులు లేకుండా వచ్చి బెదిరించిందే కాకుండా మళ్లీ పోలీసుల పైన ప్రభుత్వం పైన నెపం మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. మొన్న శ్రీకర్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వైయస్సార్ పాలనలో సురేష్ రెడ్డి చాలామందిని వేధింపులకు వివిధ రకాలుగా గురి చేయడంతో వారే మాటు రాసి దాడి చేశారని మాకు గాని వైకాపా వారికి కానీ అతను ఒక ప్రత్యర్థిని దీనిని కూడా లేని వారిపై కూడా





కేసులు పెట్టడం జరిగిందన్నా రు. మంద బలము ఉందని అనుమతి లేకున్నా వైసిపి గుండాలతో కలిసి ర్యాలీగా వచ్చి పోలీస్ స్టేషన్ నందు డీఎస్పీని సతీష్ రెడ్డి మరియు మీరు బెదిరించింది మీరే కదా అన్నారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి ,సతీష్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నా లు చేస్తున్నారన్నా రు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన సమయం నుంచి జెడ్పిటిసి ఉప ఎన్నిక జరిగే ఏ గ్రామంలో నైనా ఒక్క వైకాపా కార్యకర్తను గాని ఒక ఓటురును గాని కొట్టిన దాఖలాలు గానీ ప్రలోభాలకు లోను చేసినట్టు గానీ నిరూపించగల రా అన్నారు. దౌర్జన్యాలకు బెదిరింపులకు కేరాఫ్ అడ్రస్ వైకాపా పార్టీని అని ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని. ప్రతి ఓటర్ కూడా తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే వసతినీ కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. మీలాగా పోలీసులు అడ్డుపెట్టుకుని నామినేషన్ పత్రాలు చించి ఓటర్లను ఓటు వేయనీకుండా చేయలేదన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా స్వేచ్ఛగా తన ఓటును ఉపయోగించు కోవచ్చున్నారు. ఈనెల 12న జరిగే పోలింగ్ రోజున ప్రజలందరూ తమ ఓటు హక్కును తెదేపాకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆర్ తుమ్మలపల్లి గ్రామంలోకి బుధవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు చెందిన రాచమల్లు అనుచర గుండాలు వెళ్ళి వైకాపాకే ఓటు వేయాలి లేకుంటే ఇబ్బందులు పడుతారని చెప్పడం, ఫోన్ పే నెంబర్లు ఇమ్మని చెప్పడం వాస్తవం కాదా అని ,ఎవరు దౌర్జన్యాలకు పాల్పడుతు న్నారో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని

## పారదర్శకంగా అమలు చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూమ్ పాల నందు వర్షాకాలం నేపథ్యంలో ఇసుక లభ్యత, ఉచిత ఇసుక పంపిణీ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ వర్షాకాల సమయంలో ఇసుక సరఫరా పాయింట్లు నిర్వహించే ఏజెన్సీల కార్యనిర్వాహక ఖర్చుల చెల్లింపుపై చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లనే కొనసాగించడానికి నిర్ణయించామన్నారు అయితే, ఏటూరు పి అనంతపురం పూడికతీత (డిసిల్టేషన్ లకు సంబంధించి మరొకసారి పరిశీలించి కమిటీ ముందు నివేది కఅందించాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ప్రజా ప్రయోజన వ్యాజ్యమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇచ్చిన నివేదికల ప్రకారము జిల్లాలో 2021 2024 మధ్య ఇసుక తవ్వకాలు జరిపిన 69 ప్రదేశాలకు గాను అప్పుడు ఇసుక తవ్వకాలు నిర్వహించిన జై ప్రకాష్ వెంచర్స్ మరియు ప్రతిమా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లకు సంజాయిషీ నోటీసులు జారీ చేయవలసినదిగా తీర్మానించారు. ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి టాస్కోఫ్ర్సను బలోపేతం చేకూర్చే విధంగా మండల స్థాయి టాస్కోఫ్ర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసు కపై వచ్చే ఆదాయ వ్యయాలను పర్యవేక్షించడానికి ఒక ఆడిటర్ ను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, గనులు భూగర్భశాఖ డిడి శ్రీవెంకటసాయి, సంబదిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాలక్ష్మి అమ్మవారికి వడిబియ్యం

**బద్వేల్ అర్బన్ ఆగస్టు 07 : ప్రభాతవార్త :**

శ్రావణమాసం పురస్కరించుకొని వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ తులసి వసుందర, ట్రెజరర్ వురిమి పద్మ మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారికి వడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహించడం జరిగింది, శ్రావణమాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవి అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్ సెక్రటరీ కొలిశెట్టి ఆదినారాయణ గుప్త (రమేష్) తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, గురువారం మహాలక్ష్మి అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని చెవుల శివ సతీమణి లక్ష్మీదేవి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, పలువురు మహిళలు అమ్మవారిని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, అనంతరం వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రావణ మాసంలో అమ్మవారికి వడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభసూచికమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉంటారని అనంతరం శ్రావణమాసం విశిష్టతను పలువురికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## ఒంటిమిట్ట ఉప ఎన్నికపై మంత్రి దిశా నిర్దేశం

**కడప, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో**

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికపై పార్టీ నేతలు, కార్యకర్తలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిశా నిర్దేశం గురువారం రోజు సాయంత్రం మంత్రి మండిపల్లి గారు మాట్లాడుతూ ఒంటిమిట్టలో తెలు గుదేశం పార్టీ అభ్యర్థి కోసం నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలి. స్థానికంగా పార్టీలో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు ఉన్నా.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం. విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉంది. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు నిరాశపడాల్సిన అవసరం లేదు.. వచ్చే 4 ఏళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా పార్టీ అవకాశం కల్పిస్తోంది.



ఒంటిమిట్ట ఉప ఎన్నికపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారితో మరియు టీడీపీ జోన్ 4 ఇన్ ఛార్జ్ దీపక్ రెడ్డిల తో చర్చించిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## హెచ్ఐవి స్థితి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**పులివెందుల, ఆగస్ట్ 7 ,ప్రభాతవార్త:**





హెచ్ఐవి స్థితి ప్రతి ఒక్కరు తప్పకుండ తెలుసుకోవాలి అని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్ఐవి గురించి చర్చించుకోవాలని హెచ్ఐవి తో పాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలు, వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకక ముందే హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు మీరంతా ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్, ఫాస్ట్ అలవాటు మానుకుని, నిత్యం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంట్వూ ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో.ఆర్డినేటర్ శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతం

పులివెందుల, ఆగస్ట్ 7, ప్రభాతవార్త:



భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతమైనదని అలాగే కవులు కళాకారులకు ఆశ్రయ కల్పించి తెలుగు సాహిత్యానికి ప్రాణం పోసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని వక్తలు కొనియాడారు. దక్షిణ భారత దేశంలో అనేక ఆలయాలు నిర్మింప చేసి మన సంస్కృతి సంప్రదాయాలను, అనేక చెరువులు తవ్వించి రైతన్నల కష్టాలను తీర్చిన గొప్ప చక్రవర్తి అని వక్తలు కొనియాడారు. పులివెందుల పట్టణంలో గురువారం శ్రీకృష్ణదేవరాయ516వ పట్టాభిషేక మహోత్సవ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు భాషాభిమానులు, బలిజ సంఘం నేతలు, స్థానిక పూలంగల్లసర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయహో శ్రీకృష్ణదేవరాయ అంటూ నినదించారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల కు చెందిన బలీజ సంఘం నేతలు బత్తల నాగశేకర, నారాయణ స్వామి, సుబ్బరాయుడు, గూడూరు జగన్ ,ఓం ప్రకాష్ , అంబక పల్లె బాబు, అనిమల రామ్మోహన్, శ్రీరాములు, మునయ్య, చాగలేటి శీను, ప్రభాకర్, చలపతి, నారాయణస్వామి, సర్వేషు, ప్రతాప్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ



కె.వి పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

అధికారం లేనప్పుడు కార్యకర్తల కష్టనష్టాల్లో తోడుగా ఉండే వారినే నాయకుడంటారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం కేవిపల్లి మండలంలోని వగళ్ల కరిష్మా కళ్యాణ్ మండపం నందు వైకాపా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ గత ఎన్నికల్లో బాబు ఇచ్చిన హామీలన్నీ ఉత్తమాటలేనని తేలిపోయాయన్నారు. రాష్ట్రంలో బాబుషూరిటీ మోసం గ్యారెంటీ అన్న చందంగా కూటమి ప్రభుత్వ పాలన ఉందన్నారు. అనంతరం నియోజకవర్గంలో వైకాపాలో చురుగ్గా ఉండే యవకులకు ఆయా స్థాయి బట్టీ పార్టీ పదవులు ఇచ్చి వారికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వక్తలు కూటమి పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్‌ను ఉచితంగా అందిస్తా

ఖాజీపేట, ఆగస్టు 07, ప్రభాతవార్త:




మానవతా సంస్థ చేస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలు మనస్సుని హత్తుకొంటున్నాయని మానవతా సంస్థకు బాడీ ఫ్రీజర్‌ని వితరణగా అందించనున్నట్లు వైకాపా రాష్ట్ర నాయకులు ఈ.వి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. గురువారం నాడు ఖాజీపేట సాయి బాబా గుడిలో మానవతా సంస్థ సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ జి.సాంబశివా రెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ చేసే కార్యక్రమాలు పవిత్రమైనవని, దైవికమైన పని అని కొనిఆడారు. మానవతా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ విలువలు తరిగిపోతున్న నేటి సమాజంలో మానవతా సంస్థ సాటి మానవునికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటుచేయడం జరిగిందని తెలియజేశారు. సంస్థ కడప జిల్లా చైర్మెన్ డాక్టర్ అవటాల రామాంజుల రెడ్డి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా కష్టాలలో ఉండే అభాగ్యులను వెన్ను తట్టి ప్రోత్సహించడమే మానవతా ధర్మం అని తెలియజేశారు. సెంట్రర్ కమిటీ డైరెక్టర్ రాటాల గోపి మాట్లాడుతూ విలువలతో కూడిన సమస్త మానవతా సంస్థని, విలువలను పునరుద్ధరింపచేసి సమాజ స్థాపన మానవత్యా ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, వైకాపా నాయకులు ఈవి మహేశ్వర్ రెడ్డి, ఖాజీపేట సిపిసి ఛానల్ పైడేల జయచంద్రా రెడ్డి, డాక్టర్ సి.సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఇరగంరెడ్డి కృష్ణారెడ్డి, పి.సుబ్బరాయుడు, డాక్టర్ సుబ్బిరెడ్డి, రెడ్యం సుబ్బారెడ్డి, తవ్వా సుబ్బారెడ్డి, సాహిత్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై గ్రామ సభ



దువ్వూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఇటివల భూ రిజర్వేషన్ పూర్తయిన సంధర్భంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో స్థానిక తహీసల్దార్ సంజీవ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా ఇడమడక రెవెన్యూ గ్రామాన్ని తీసుకొని రీ సర్వేను పూర్తి చేశామన్నారు. వాటికి సంబంధించిన రికార్డులను తయారు చేసి గురువారం రైతులకు అందజేశామని అన్నారు. గ్రామంలో ఎటువంటి భూ సమస్యలు లేకుండా ఉండేందుకు ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామని, నూటిని నూరు శాతం రీ సర్వేలో తప్పులు లేకుండా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని రైతులను కోరారు. ఈ గ్రామసభలో డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, సర్వేయర్, వీఆర్వో హరి తదితరులు పాల్గొన్నారు.

## 16మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో గురువారం సిబ్బందితో కలిసి దాడి చేసి 16మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు గ్రామంలో ఎటువంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా నాగరాజు అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో అతని వద్ద నుండి 16మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

కురబలకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త :



చౌకదుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

చౌకదుకాణ డీలర్లు రేషన్‌కార్డుదారులకు నిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని కురబలకోట తహాశీల్దార్ దనంజనేయులు హెచ్చరించారు. గురువారం కురబలకోట మండలంలోని 15, 16, 17, 25నెంబర్లు గల చౌకదుకాణాలను తహాశీల్దార్, సిఎస్ డిటి చాణిక్యతో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సరుకులను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. స్టాక్ వివరాలను పరిశీలించి కార్డుదారులను విచారించారు. నిర్ణయిత సమయాల్లో చౌకదుకాణాలను తెరచి కార్డుదారులకు స్టాక్ ఉన్నంతవరకు పంపిణీ చేయాలని ఆదేశించారు.

## చేనేతలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న దృశ్యం

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సారఅహ్మద్ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికులను వైకాపా ఆధ్వర్యంలో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేనేతలకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది నేతన్న నేస్తం కింద రూ.24వేలు కార్మికుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేతన్న నేస్తం పథకాన్ని పూర్తిగా తొలగించిందన్నారు. చేనేతలను విస్మరించిన కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్, కౌన్సిలర్ శివయ్య, మాజీ డైరెక్టర్ దండు రామాంజులు, మునిశేఖర్, చరణ్, రేవతి, నారాయణ, మిలిటిరి మల్లికార్జునరెడ్డి, శారదారెడ్డి, వినూతబాయ్, మేరీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం చాలా అమూల్యమైనది

### డాక్టర్ అనమరెడ్డి చాముండేశ్వరి

మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :




సన్మానిస్తున్న దృశ్యం

బాల్యం చాలా అమూల్యమైందని ఎస్ఆర్ఎం ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ చెన్నై డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరిలు తెలిపారు. గురువారం పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగదని కావున బాల్యంలోనే మంచి అలవాట్లు సత్‌ప్రవర్తనతో అందమైన ఆదర్శమంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. భాతర పౌరులుగా ఎదగాలని ఏ పనిచేసినా ఏకాగ్రతతో చేస్తే సత్‌ఫలితాలు వస్తాయన్నారు. గురువులే ఉన్నత స్థాయికి చేరుస్తారన్నారు. 23ఏళ్ళుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిరాధరణకు గురైన పిల్లల కోసం పని చేస్తొందని సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్.బాబు తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై చిన్నచూపు వివక్షతను రూపుమాపి సగౌరవంగా సమాజంలో తిరగడానికి ఇలాంటి వారే ఆదర్శమని సంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపి ఆనంద్, కోశాదికారి గిరిజామ్మాల్ చేతుల మీదుగా చాముండేశ్వరీని శాలువతో సత్కరించి జ్ఞాఫికను అందజేశారు.

## సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం..

కలికిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త:



సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం లాంటిదని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వివిధ కారణాలతో అనారోగ్యాలతో బాధపడుతున్న 18 మంది కుటుంబ బాధితులకు రూ.25.99లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే నగిరిపల్లెలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే సీఎం సహాయ నిధి చెక్కుల ద్వారా అనేక కుటుంబాలను ఆదుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి సింగిల్ విండో ఛైర్మన్ నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ మల్‌రెడ్డిగారిపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గంగాదేవి, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో రక్షిత మంచినీటి బోరుకు మరమ్మతులు చేయించడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది.

## వంద కుటుంబాలు టీడీపీలో చేరిక



జమ్మలమడుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

పులివెందుల మండలం కొత్తపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవీంద్రారెడ్డి వంద కుటుంబాల వారికి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి సుబ్బరామిరెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి

జమ్మలమడుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మలమడుగు పట్టణం 3రోడ్ల కూడలిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే కుండా రామయ్య విగ్రహానికి చేనేత నాయకులు పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు సాగి ఏఈవోకు చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిగించల చంద్రమౌళి మాట్లాడుతూ 11వ జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి రాష్ట్ర జనాభాలో 10 శాతం చేనేతలు ఉన్నారని రాష్ట్ర వవ్యాప్తంగా అనేక మంది చేనేతలు పని లేక నేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతూ అప్పుల బాధలు తాళలేక సుమారు 57 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నేతన్న నేస్తం ద్వారా ప్రతి కుటుంబానికి పెట్టుబడి రాయితీ కింద ఏడాదికి రూ.24వేలు అందించిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 87వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత బస్టాండు వద్ద పాత పోలీసు స్టేషన్ ప్రాంగణంలో చేతి వృత్తులు, చేనేత ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకునేందుకు షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తే ఇక్కడ చేనేతలు అభివృద్ధి చెందుతారన్నారు. ఎన్‌హెచ్‌డీపీ స్కీంలో బ్లాకులెవెల్ క్లస్టర్స్ ద్వారా చేనేత సహకార సంఘాలలో లేని కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలూరు మాజీ మండలాధ్యక్షులు నగళ్లపాటి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ బడిగించల జనార్ధన్, పల్లా గంగారామ్, చేనేత నాయకులు వీరభద్రయ్య, కుండా రామచంద్రుడు, ఊసువాండ్ల పాములేటి, బడిగించల వెంకటేష్, పాములేటి, ఉదయగిరి శివశంకర్, పెద్ద సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.




## దాడి శోచనీయం..



కడప కార్పొరేషన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, వైసిపి నాయకులు వేల్పుల రాములపై టిడిపి నాయకులు దాడి చేయడం శోచనీయమని వైసిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మెట బసవరాజ్ అన్నారు. గురువారం కడప నగరం పాత బస్టాండ్ కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట వైసీపీ బీసీ విభాగం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాముపై దాదాపు వందమంది విచక్షణా రహితంగా రాళ్లు, కర్రలు, దాడి చేశారని ఆరోపించారు. ఓటు మీ భయంతోనే టిడిపి నాయకులు వైసిపి నాయకులు పై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై చేస్తే బీసీ ఓటర్లు భయభ్రాంతులకు లోనై పోలింగ్ కు దూరంగా ఉంటారనే దురుద్దేశంతో ప్రవర్తించారన్నారన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 12న జరిగే ఉప ఎన్నికకు పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేసి స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్వేచ్ఛగా ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించు కునే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నేటపల్లె శివరాం, బీసీ సెల్ రాష్ట్ర సెక్రటరీ శివ యాదవ్, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

## నల్లేరు విశ్వనాథరెడ్డిని పరామర్శించిన వైసిపి నేతలు



పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 7ప్రభాతవార్త:

గత 10 రోజులుగా తీవ్ర జ్వరం , బాడీ పెయిన్స్‌తో బాధపడుతున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి స్థానికంగా చికిత్స పొందినప్పటికీ ఆరోగ్యంలో మెరుగుదల లేకపోవడంతో, ప్రస్తుతం విజయవాడలోని ఆయుష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన్ని పరామర్శించేందుకు పోరుమామిళ్ల మండల వైఎస్సార్సీపీ ప్రముఖులు రాళ్లపల్లి రవికుమార్, తమ్మిశెట్టి రఘురాములు, షేక్. హబీబ్ భాషా, బత్తల భూతప్ప, ఆరె రమణయ్య ,షేక్. నాయబ్ రసూల్, కొండా రామకృష్ణారెడ్డి, ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్‌కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రాణాలకు తెగించి దొంగను పట్టుకున్న ఇంటి యజమాని

రాజుపాళెం, ఆగస్టు 07, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో గురువారం పట్టపగలు దొంగతనానికి వచ్చి ఇంట్లో చొరబడి దొంగ తనానికి పాల్పడిన దొంగను ఇంటి యజమాని దొంగతో పోరాడి ప్రాణాలకు తెగించి ఇరుగు పొరుగు వారి సహాయంతో దొంగను పట్టుకున్నాడు. పట్టుకున్న దొంగను గ్రామస్థులు బంధించి చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ విశయమై ఎస్ఐ కత్తి వెంకటరమణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే... టంగుటూరు గ్రామానికి చెందిన వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి తన ఇంటి తలుపులు మూసి కాంపౌండ్ బయట చెట్టుకింద ఇరుగు పొరుగు వారితో మాట్లాడుతుండగా ఇదే అదునుగా దొంగ ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడు. ఇంట్లో చిన్న అలికిడి వినబడటంతో ఇంటి దగ్గరకు యజమాని వెళ్లి చూడగా తలుపులు తెరిచి ఉండటంతో ఇంటిలోనికి వెళ్లగా గమనించిన దొంగ ఇంటి యజమానిపై ఇనుప రాడ్డుతో దాడికి పాల్పడి గాయపరిచాడు. గాయాల పాలైన యజమాని కేకలు వేస్తూ దొంగను పట్టుకునే సమయంలో ఇరుగు పొరుగు వారి సహకారంతో దొంగను పట్టుకొని బంధించారు. గ్రామస్థులు బంధించిన దొంగను దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ విశయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యజమానిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విశమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

## చేనేత దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



జమ్మలమడుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మైలవరం వద్ద గల టెక్స్‌టైల్స్ పార్కు నందు గురువారం 11వ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంటు ఎన్‌డీఏ కూటమి ఇన్‌ఛార్జి, జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చేనేత అధికారులు, చేనేతలు, ప్రజలు, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూటీ డిక్కీలో ఉంచిన నగదు మాయం..

- ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సంఘటన
- టుటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

రాజుపాలెం మండలం టంగుటూరు హరిజనవాడ ఎంపీపీ స్కూల్లో టీచర్‌గా పని చేస్తున్న కల్లూరు రమణారెడ్డి ప్రొద్దుటూరు పట్టణం గోకుల్ నగర్-1లో నివాసం ఉంటున్నాడు. తన ద్విచక్ర వాహనం డిక్కీలో ఉంచిన రూ.3.95లక్షలు నగదు ఎవరో దొంగలు ఎత్తుకెళ్లారని ప్రొద్దుటూరు టుటౌన్ పీఎస్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. తన భార్య సబితారెడ్డి అన్నమయ్య జిల్లా చిట్వేలిలోని జడ్పీ హైస్కూల్లో టీచర్‌గా పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటే బీరం రామాంజనేయులురెడ్డి నాకు మంచి స్నేహితుడని రెండు సంవత్సరాల కిందట మేమిద్దరం కలిసి ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీలోని ప్రేమ్‌నగర్‌లో 6.019 సెంట్లు స్థలం కొనుగోలు చేశామన్నారు. ఆ స్థలాన్ని మేమిద్దరం కలిసి కడప టౌన్‌కు చెందిన బి.మల్లేశ్వరికి రూ.9,91,000 అమ్మగా అందులో భాగంగా ఆమె మంగళవారం తన ఖాతాలో రూ.4,95,500 జమ చేసిందన్నారు. స్థలం రిజిస్ట్రేషన్ కోసం బుధవారం మధ్యాహ్నం నుంచి సెలవు తీసుకొని స్కూలు నుంచి ప్రొద్దుటూరుకు వచ్చానని తరువాత నేను తన ద్విచక్ర వాహనంలో బ్యాంకులో నగదు డ్రా చేసుకొని తన ద్విచక్ర వాహనం డిక్కీలో ఉంచుకున్నారన్నారు. రిజిస్ట్రేషన్ సమయం ముగిసిన తరువాత నగదు చెల్లించేందుకు డిక్కీ తెరవగా అందులో నగదు రూ.లక్ష మాత్రమే ఉందని మిగిలిన రూ.3,95,500 మాయమైందన్నారు. తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ సదాశివయ్య తెలిపారు. బంగారు దుకాణాలకు,బ్యాంకుల వద్దకు వెళ్లే వారు వాహనాల్లో డబ్బులు ఉంచి బంగారు నగదలు ఉంచి వెళ్లవద్దని కచ్చితంగా వాటిని తీసుకెళ్లాలని సూచించారు. దొంగలుఅన్నింటినీ గమనిస్తుంటారని ఎక్కడ ఏ చిన్న అనుమానం వచ్చినా పోలీసులకు తెలపాలని సూచించారు.

## ఆది అక్రమ ఆస్తులపై సిఐడికి ఫిర్యాదు చేస్తా

### మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధరామిరెడ్డి

రాయచోటి పట్టణం ఆగస్ట్ 7 , ప్రభాత వార్త:



దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి పోలీసులు నాపై కేసులు పెట్టారని మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆదినారాయణ రెడ్డి అతని అనుచరులు నా స్థలంలో రాళ్లు నాటేందుకు ప్రయత్నించడంతో ఈ స్థలంపై నాకు కోర్టు నుంచి ఇంజెక్షన్ ఆర్డర్ కాఫీ ఉందని మీరు వెళ్లి పోవాలని చెప్పినా కూడా నాపై దౌర్జన్యం చేశారన్నారు. ఆదినారాయణ రెడ్డి మాపై దౌర్జన్యం చేస్తే మాపై కేసులు కట్టడం ఎమిటని ఆయన ప్రశ్నించారు. నా తప్పు ఎద్దైన ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం అన్నారు. అంతే కాకుండా ఆదినారాయణ రెడ్డి ఆక్రమ ఆస్తులపై సిఐడికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ అనవసరంగా మాపై కేసులు నమోదు చేశారని తెలిపారు. దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి పోలీసులు మాపై కేసులు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఆదినారాయణరెడ్డి, అతని భార్య సుజన, అభినయ్ రెడ్డి, ఉదయ్ లపై కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## మండల పరిషత్ కార్యాలయంలో పి4 సర్వే

పెండ్లిమర్రి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పి-4 సర్వే బంగారు కుటుంబాలపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, వెలుగు వీఓఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో, తహసీల్దారు, డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు. సర్వే 96 శాతం పూర్తి అయిందని బంగారు కుటుంబాలు దాదాపుగా 250 కుటుంబాలు అర్హత ఉన్నాయని పంచాయతీ కార్యదర్శులు చాలా బాగా చేస్తున్నారని వారు తెలిపారు. వీటన్నింటిపై సోమవారం మళ్లీ వీఓఏలతో వారి వారి సచివాలయాలలో సమావేశం నిర్వహించాలని తెలిపారు. మరియు బంగారు కుటుంబాలకు మార్గదర్శకులని సూచించి ఆ కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మ్యాపింగ్ చేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

## ఇళ్లపై సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ప్రజలను చైతన్య వంతం చేయాలి

### చీఫ్ జనరల్ మేనేజర్ జానకిరామ్



పీఎం సూర్య ఘర్ మీద అవగాహన సదస్సులో సిజిఎం జానకిరామ్

రాజంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

గృహ అవసరాల కోసం విద్యుత్ తో అవసరం లేకుండా ఇళ్లపై సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలను చేతనవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అందుకు అంకితభావంతో పనిచేయాలని ఆ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకి రామ్ సూచించారు. గురువారం రాజంపేట విద్యుత్ శాఖ ఈ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు.గృహ అవసరాల కోసం నిర్వహించిన చర్చలు ప్రజలకు పీఎం సూర్య గర్ పైన అవగాహన కల్పించి విరివిగా ఈ సబ్సిడీ గల అవకాశాన్ని వినియోగించుకోనేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సూపరెంటెంట్ ఇంజనీర్ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రాజశేఖర్ రెడ్డి, డిఈ లు సురేంద్రనాథ్, భాస్కర్రావు, మురళీధర్ రెడ్డి, ఏఈలు ఎంవీ చంద్రశేఖర్, కుమార్, ఈశ్వర్ రాజు, సఫీ శ్రీనివాసులు, యోగా నందం, సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, చలపతి, బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## కలసపాడులో ఘోరం

### నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యం

రాజంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

కామంతోతో కళ్ళు మూసుకున్న కసాయిలు మానవత్వాన్ని మంట కలుపుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారులపై కూడా దారుణానికి ఒడిగడుతున్నారు. వీధిలో ఆడుకుంటున్న ఓ నాలుగేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అఘాయిత్యం చేసిన దారుణ సంఘటన కడప జిల్లా కలసపాడు మండలంలో జరిగింది. వీధిలో చిన్నారి ఆడుకుంటుండగా మోటార్ బైక్ పై వచ్చిన పదహారేళ్ల యువకుడు అమ్మాయిని తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఈ విషయం తల్లిదండ్రులకు ఆలస్యంగా తెలిసింది. కలసపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నారి ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. వైద్యం కోసం చిన్నారిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన కూతురిపై దారుణానికి ఒడి కట్టిన యువకుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరిక



రాష్ట్ర మంత్రులు సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నేతలు

రాజంపేట,ఆగస్టు 7 ప్రభాతవార్త

ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. వైసీపీ పట్టణ కీలక పంచాయతీల్లో పలువురు ఆ పార్టీ చెందిన నేతలు టిడిపి వైపు చూస్తున్నారు. గురువారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, అన్నమయ్య టిడిపి అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్రాజు సమక్షంలో మంటపంపల్లె పంచాయతీ, మారయ్యగారి పల్లెలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో 40కు పైగా కుటుంబాలు చేరాయి. వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని పార్టీలో చేరిన నేతలకు మంత్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జోన్ 4ఇంచార్జ్ దీపక్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, చింతరాజు పల్లె టిడిపి నేత బొడ్డీ వెంకటరమణ నాయుడు,ఒంటిమిట్ట మండల నాయకులు, పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి కోసం గెలుపు కోసం రాజంపేట నుంచి తరలిన నాయకులు పాల్గొన్నారు.

## వీది గ్రామ సింహాలు స్వైర విహారం.

రామసముద్రం ఆగస్ట్7 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న మండలంలోని ప్రజలు రోజురోజుకు పెరిగిపోతున్న కుక్కలు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు. ఎందరో కుక్కలు దాడిలో గాయపడ్డారు. ఉదయం పూట పిల్లలను స్కూలుకు వదలాలంటే భయం ఒంటరిగా బయటికి రావాలంటే భయపడుతున్న మహిళలు. ప్రజాప్రతినిధులైన పట్టించుకుని అధికారుల ద్వారా ఈ కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని కోరుతున్న మండలప్రజలు.

## ఐసిడిఎస్ సిడిపిఓగా కొండమ్మ



ముద్దనూరు ఆగస్టు 07. ప్రభాతవార్త:
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓగా అనంతపురం జిల్లా అర్బన్‌లో ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న కొండమ్మ పదోన్నతిపై ముద్దనూరు సిడిపిఓగా బాధ్యతలు గురువారం నాడు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హైమావతి పదోన్నతిపై అన్నమయ్య జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బదిలీ అయినట్లు తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి దోహదపడతానన్నారు.

## ఏఐటిఎస్‌లో సివిల్ ఇంజనీరింగ్‌పై సమీక్ష

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట ఎఐటిఎస్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం సమీక్షా సమావేశం జరిగింది "సిమెంటిషియస్ పదార్థాల లక్షణాలను గుర్తించటం, పరికరాలు, సాంకేతికతలు మరియు అవగాహన" అనే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కె. చిరంజీవి రెడ్డి, పోస్ట్‌డాక్టరల్ ఫెలో, ఐఐటీ హైదరాబాద్ నుంచి విచ్చేసి ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసంలో సిమెంటిషియస్ పదార్థాల రసాయనిక, నిర్మాణాత్మక మరియు ప్రవర్తనా లక్షణాల విశ్లేషణకు ఉపయోగించే ఆధునిక విశ్లేషణ పరికరాలు మరియు సాంకేతికతలపై లోతైన అవగాహనను అందించారు. ఈ అవగాహన విద్యార్థులకు మాత్రమే కాక, పరిశోధనల అభివృద్ధికి మరియు నిర్మాణ రంగంలోని నాణ్యత నియంత్రణకు ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు. కార్యక్రమానికి విశ్వవిద్యాలయ గౌరవనీయులు డా. ఎస్ఎంవీ నారాయణ (ప్రిన్సిపాల్), డా. ఎన్. మల్లికార్జునరావు (రిజిస్ట్రార్) మరియు డా. ఈ. సాయిబాబా రెడ్డి (వైస్ చాన్సలర్) హాజరై ప్రసంగించారు.

## 10న అన్నమయ్య జిల్లాకు పివిఎన్ మాధవ్

సారథ్యం పేరుతో బిజెపి పర్యటన

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ 10వ తేదీన అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నట్లు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. జిల్లాలో సారథ్యం పేరుతో బిజెపి నేతలతో కలిసి మాధవ్ పర్యటిస్తారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత భారత్ లక్ష్యం కోసం సారధులుగా కార్యకర్తలను తీర్చిదిద్దేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం పేరుతో జిల్లాల పర్యటన చేపట్టారన్నారు. దానిలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటికి వస్తున్నారన్నారు. కావున కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన ధ్యేయం



ముద్దనూరు ఆగస్టు 07. ప్రభాతవార్త:
జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలు జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను భేదం లేకుండా కౌమార దశలో ఉన్న పిల్లలలో నులిపురుగుల నిర్మూలనే ధ్యేయంగా ఈనెల 12వ తేదీ మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యాసంస్థలలో సిబ్బంది ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు తప్పకుండా అల్బానజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయాలని మండల ఏవో పరిపూర్ణ అరుంధతి, వైద్యులు డా. కరిష్మా, డా. శ్రీకాంత్ తెలిపారు. నులిపురుగుల నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, సూపర్వైజర్ రామారావు జయమ్మ,ఆరోగ్య కార్య కర్తలు జైయకర్ ఏయన్యం ఇందిరమ్మ, పద్మావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపక సంఘం నల్లబ్యాడ్జీలతో నిరసన

కడప ఆగస్టు 07. ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయి డిగ్రీ లెక్చరర్ల JAC అధ్యాపక సంఘం ఉన్నతాధికారులను కలిసి గత నాలుగు, అయిదు నెలలుగా సాధారణ బదిలీల కొరకు అర్హత కలిగిన బోధన, బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని లెక్చరర్ల నామ్నీకరణాన్ని సహాయ ఆచార్యులుగా, సహ ఆచార్యులుగా మార్చమని పలు దఫాలుగా విన్నపాలు చేసినది. కానీ, ఉన్నతాధికారులు మా అభ్యర్థన పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుకు స్పందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా నేడు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషాకి వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరిని నిరసిస్తూ, నల్ల బాడ్జీలు ధరించి విధులకు హాజరు అయినామని జి.సి.టి.ఎ. తరపున డా. సి.వి. కృష్ణవేణి, ఎ. హరిత, డాక్టర్ బి. స్వరూప, కె. నమ్రత, పి. సుజాత, డాక్టర్ ప్రకాష్ రెడ్డి మరియు జి.సి.జి.టి.ఎ. తరపున డా. పి. శచీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు త్వరగా స్పందించి, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అప్పుల బాధతో యువ రైతు మృతి

మైదుకూరు, ఆగస్టు 07,ప్రభాతవార్త:



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని యల్లంపల్లికి చెందిన మూలే.ఇంద్రసేనారెడ్డి (41) అప్పుల బాధ తట్టుకోలేక గురువారం ఆత్మ హత్య చేసుకుని మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలంగా వ్యవసాయం చేస్తూ వరుసగా నష్టాలు రావడంతో అప్పుల పాలయ్యాడు. దీనితో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.తండ్రి మృతి చెందడంతో పిల్లలు అనాధలుగా మారారు.మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు.

## ఆత్మహత్య చేసుకుంటానంటూ సెల్ టవర్ ఎక్కిన వ్యక్తి

యర్రగుంట్ల ఆగష్టు 07 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని షాదీ ఖానా వీధిలో నివాసం ఉన్న మధు (47) జువారిలో కాంట్రాక్ట్ లేబర్ పని చేసుకుంటూ జీవిస్తున్నా, గత కొంత కాలంగా ఆరోగ్యం సరిగా ఆర్థికంగా చితికిన ఈ వ్యక్తి బుధవారం రాత్రి 11 గంటలకు షాది ఖానా వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కి అప్పులు ఎక్కువ ఉన్నాయని, నాకు ఆత్మహత్య అంటూ పైకి ఎక్కడన్నా సమాచారం తెలుసుకున్నా ఏఎస్ఐ రాజారెడ్డి అక్కడికి చేరుకొని ఆత్మహత్య చేసుకుంటానని వ్యక్తిని సామరసంగా మాట్లాడి కింద దించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి తరలించారు.

## రాచపల్లిలో ఇంటింటి ప్రచారం

సిద్ధవటం ఆగస్టు 7 ప్రభాతవార్త



సిద్ధవటం తెలుగుదేశం నాయకులు ఒంటిమిట్టం మండలం రాచపల్లిలో రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసినారు రాచగుడిపల్లి గ్రామపంచాయతీ లోని రాచపల్లి గ్రామంలో కుటమి జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుసిద్ధవటం మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎక్స్ ఎంపీపీ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కాదే శ్రీనివాసులు నాయుడు,పెద్దపల్లి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాహి ద్ హుస్సేన్, అబ్జర్వర్ ముస్తాక్ హుస్సేన్ ఎం.పీ.పీ ప్రతినిధి నల్ల గుండు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలేజ్ గ్రౌండ్ ఆక్రమణ నియంత్రించండి

తంబళ్లపల్లె ఆగస్టు 7 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవడంపై స్థానిక టిడిపి నేతలు తాసిల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. గురువారం టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లెలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు టిఎన్ కుటుంబీకులు స్థల విరాళంతో సహకరించారని అలాంటి స్థలాన్ని కొందరు ఆక్రమించినట్లు చెప్పారు. కాలేజీ విద్యార్థులు క్రీడా మైదానం లేక క్రీడలు కొనసాగింపుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఆక్రమించిన కాలేజీ క్రీడా స్థలాన్ని సర్వే నిర్వహించి గ్రౌండ్ ను దురాక్రమణ నుండి కాపాడాలని తాసిల్దార్ ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, వికలాంగ అధ్యక్షుడు రామాంజులు, టైలర్ శ్రీనివాసులు, దళిత నాయకులు రెడ్డప్ప, ఐసుల కృష్ణ, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల అభివృద్ధికి సంక్షేమానికి భరోసా

ప్రొద్దుటూరు నియోజకవర్గం కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు ఆగస్టు 7 ప్రభాతవార్త
దేశంలోని చేనేతల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బిజెపి పాలనలోనే ఈ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని, చేనేతల పట్ల చిత్తశుద్ధితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో రకాలుగా వారి అభివృద్ధి కోసం పథకాలను ప్రవేశ పెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వాలు తెలిపిన చోట టెక్స్ టైల్స్ పార్కులు, ఆధునిక వ్యవస్థల ఆవిష్కరణ, ఎగుమతులకు ప్రోత్సాహం అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వున్న ఎన్డీయే ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని వివరించారు.

### జిల్లా కేంద్రంగా ప్రొద్దుటూరును చేయాలని విజ్ఞప్తి

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజనను సమీక్ష చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని, ఈ కమిటీకి రాష్ట్ర బిజెపి శాఖ తరపున ప్రొద్దుటూరు ను జిల్లా కేంద్రం చేయాలని ప్రతిపాదన పంపుతామని వివరించారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు జిల్లా కేంద్రంగా ప్రొద్దుటూరు ఏర్పాటు చేయాలని మంత్రి సత్య కుమార్‌కు ప్రతిపాదనలకు విజ్ఞప్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అలూరు శరత్ బాబు, సుబ్రహ్మణ్యం, పల్లా వెంకట సుబ్బయ్య, నాగమళ్ళ నాగరాజు, వద్ది వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిల్క్ యూనివర్సిటీ ఏర్పాటుతోనే...

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష

ప్రొద్దుటూరు ఆగస్టు 7 ప్రభాతవార్త



రాష్ట్రంలోని చేనేత వర్గం సంక్షేమం ఆర్థిక అభివృద్ధి చెందాలంటే ఏర్పాటుతోనే సాధ్యమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాషా పేర్కొన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేనేతలు అధికంగా ఉన్నారని వారి సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతన్నల అభివృద్ధిని కాంక్షించి ప్రొద్దుటూరుకు 150 ఎకరాలలో పార్కు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారన్నారు కానీ ఆ తర్వాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు అవేమీ పట్టించుకోకపోవడంతో చేనేతలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఒక చేనేత వందల మందికి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకొని రావలసిన అవసరం ఉందన్నారు ఇది సాధ్యం అవ్వాలంటే ఒక సిల్క్ యూనివర్సిటీ ఏర్పాటుతోనే అన్నారు. అందుకే రాబోవు రోజుల్లో నేతన్నలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ప్రధానంగా వస్తామన్నారు ప్రొద్దుటూరులో టెక్స్టైల్ అండ్ తీసుకొని రావడమే కాకుండా ఆగిపోయిన అపెరల్ పార్క్ పున ప్రారంభిస్తామని తెలిపారు.

## హాలిడేస్‌ని పాఠశాలలు తప్పక పాటించాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 7 ప్రభాతవార్త ః
జిల్లాలోని అన్ని యాజమాన్యముల పాఠశాలలు ప్రభుత్వ సెలవు రోజులలో పాఠశాలలు తెరువకూడదు అని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు అలాగే. ఏలాంటి తరగతులు, ప్రత్యేక తరగతులు మరియు సాయంత్రము 05.00 గంటల తర్వాత కూడా ఎటువంటి ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదు. ఉప విద్యాశాఖాధికారులకు మరియు మండల విద్యాశాఖాధికారుల వారి పరిధిలోని అన్ని యాజమాన్య సాఠశాలలు ఈ ఉత్తర్వులు పాటించునట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు,అనుమతి లేని ప్లేస్కూల్ యాజమాన్యములవారు సోమవారము అనగా అనుమతులు పొందని ప్లేస్కూల్స్ తెరువకూడదు, ఈ ఉత్తర్వులు ఉల్లంగించిన పాఠశాలల పై తగు చర్యలు తీసుకొనబడునని డా. షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖాధికారి, వై. యస్. ఆర్. జిల్లా కడప తెలియజేశారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు

గాలివీడు, ఆగస్టు 7(ప్రభాతవార్త):



మండల కేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శ్రవణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామునే శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముత్తైదు మహిళలచే కుంకుమార్చన గావించి అమ్మవారికి చీరెసారె సమర్పించనున్నట్లు వారు స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అత్యంత కీలకం

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

పీలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త :
పీలేరు నియోజకవర్గంలో అనేక కారణాల వల్ల అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందిన పేదలకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ పలు రకాల అనారోగ్యంతో బాధపడుతూ అప్పులు చేసి చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 18 మంది లబ్ధిదారుల కుటుంబాలకు 25లక్షల 99వేల 98 రూపాయలు చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందించడం జరుగు తుందన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం




సిద్ధవటం ఆగస్టు 7 ప్రభాతవార్త :
సిద్ధవటం మండల పరిధిలోని ఉప్పరపల్లెలో ప్రపంచ జాతీయ చేనేత కార్మికుల దినోత్సవాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన,రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.రామయ్య మాట్లాడుతూ,భారతదేశ చేనేత పరిశ్రమను అభివృద్ధి పరచటానికి ప్రతి ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడు అరెస్ట్

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 7ప్రభాతవార్త.
పెద్దమండ్యం పోలీసులు మధ్యాహ్నం చెక్ బౌన్స్ కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దమండెం ఎస్సై కథనం మేరకు.. మదనపల్లె ఏడిజే కోర్టులో నడుస్తున్న చెక్ బౌన్స్ కేసులో నిందితుడుగా ఉన్న చౌడేపల్లి హెల్త్ సెంటర్లో అసిస్టెంట్ ప్రైమరీ పని చేసే షఫీక్ అహ్మద్ ను గురువారం పెద్ద మండెం పోలీసులు పట్టుకున్నారు. వెంటనే అతన్ని 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం స్థానిక కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

## చేనేతలకు ఆర్థిక భరోసా

ప్రొద్దుటూరు ఆగస్టు 7 ప్రభాతవార్త



రాష్ట్రంలోని చేనేత వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక నేతాజీ నగర్ రెండో వీధిలో ఉన్న చేనేతలను ఆయన నేరుగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని చేనేతల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు అనంతరం నేతలను ఆయన ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో చేనేత కుటుంబాల సభ్యులు వాసి వెంకటేశ్వర్లు అనసూయమ్మ పుల్లయ్య మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ



అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఓ

పీలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త:
పీలేరు తహశీల్దారు కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం డిఆర్ఓ తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ కేంద్రం కావడంతో రెవెన్యూ సమస్యలపై అనేకమంది జిల్లా కేంద్రానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిస్టిక్ రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారికి పలు రకాల ఫిర్యాదులతో వస్తుంటారని తెలిపారు. అయితే వాటిని మండల కేంద్రాలలోనే వీలైనంత వరకు పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. మండల కేంద్రంలో పరిష్కారానికి వీలుకాని సమస్యలను మాత్రమే జిల్లా కేంద్రానికి పంపాలే తప్ప, సమస్యలన్నిటినీ జిల్లా అధికారులతో ముడిపెట్టవద్దని సూచించారు. పీలేరు తహశీల్దారు శివకుమార్ పనితీరు బాగుందని, అయితే సిబ్బంది కొరతతో ప్రజలకు అనుకున్నంత సేవ చేయలేక పోతున్నట్లు గమనించిన డిఆర్ఓ తొందరలోనే ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరయ్య, వీఆర్వోలు హేమంత్ నాయక్, సిద్దయ్య, శ్రీనివాసరావు, కళ్యాణి, ఏఎస్ఓ రాఘవ రెడ్డి, సిబ్బంది నాగేంద్రబాబు, జయంతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఊర్లకు వెళుతున్నారా పోలీసులకు సమాచారం ఇవ్వండి.

మైదుకూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త:
మైదుకూరు పట్టణం మరియు గ్రామాల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి. వరుస సెలవు సెలవు దినాల కారణంగా దొంగతనాలు జరగకుండా నివారించేందుకు ప్రతి ఒక్కరూ కూడా మీరు ఏవైనా ఊర్లకు వెళుతున్నప్పుడు పోలీసులకు ముందుగా సమాచారం అందించాలని, అలాగే విలువైన వస్తువులను ఇంటి యందు ఉంచుకోకూడదని,అలాగే మోటార్ సైకిళ్లకు సైడ్ లాక్ వేసుకోవాలని,పై విషయాలలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని మైదుకూరు అర్బన్ పీఎస్,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రమణా రెడ్డి, విజ్ఞప్తి చేశారు.

## స్కూల్‌వ్యాన్ కిందపడి విద్యార్థి దుర్మరణం

మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :
నిమ్మనపల్లె మండలంలో స్కూల్ వ్యాన్ కిందపిడి విద్యార్థి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. గురువారం సాయంత్రం తీవ్ర విషాదాన్ని నింపిన ఘటనపై పోలీసుల కథనం మేరకు. మండలంలోని వెంగంవారిపల్లె పంచాయితీ పాతకొండ సానివారిపల్లెకు చెందిన దంపతులైన మల్లికార్జున, శ్రావణిల కుమారుడు దివాకర్(4) నిమ్మనపల్లెలోని విజయవాణి స్కూల్‌లో నర్సరీ చదువుతున్నాడు. అదే స్కూల్‌లో వ్యాన్‌లో సాయంత్రం ఇంటి దగ్గర వదుతులై డ్రైవర్ బాలుని తొక్కించాడు. ప్రాణాలు ఉన్నాయని స్థానికులు వెంటనే బాలుడుని నిమ్మనపల్లె పిహెచ్‌సికి తరలించారు. అప్పటికే చనిపోయాడని డాక్టర్లు ధృవీకరించినట్లు తెలిపారు.

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

రాజంపేట,ఆగస్టు 7 ప్రభాతవార్త
విద్యార్థులలో సైన్స్ పట్ల ఉన్న శ్రద్ధను, జిజ్ఞాసను పరిశీలించి వారిని పదును పెట్టి తీర్చిదిద్దాలని జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి కోరారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు అన్న విషయాన్ని సైన్స్ ఉపాధ్యాయులు మర్చిపోకూడదన్నారు. గురువారం రాజంపేట బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించిన డివిజనల్ స్థాయి ఇన్స్పైర్ మనాక్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలల లోని అన్వేషణాత్మక ఆలోచనలు పెంపొందటానికి ప్రతి విద్యార్థినీ సైన్స్ సంబంధిత పోటీలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలకు వారి మనసులో నుండి పుట్టుకొచ్చిన అన్వేషణాత్మక ఆలోచనలను ప్రాజెక్టులుగా రూపొందించేటట్లు ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి విభాగం, ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనాక్ అవార్డుల కొరకు ఈ ప్రాజెక్టులను సమర్పించాలన్నారు. 6, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునన్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి గరిష్టంగా 7 నామినేషన్లు సమర్పించవచ్చునని తెలిపారు. కాబట్టి ప్రతి పాఠశాల నుండి విద్యార్థులను ప్రోత్సహించి ఇన్స్పైర్ అవార్డుల కొరకు సెప్టెంబర్ 15 లోపు నామినేషన్ సమర్పించాలన్నారు. రాజంపేట డివిజన్ పరిధిలోని 7 మండలాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జయలక్ష్మి, రిసోర్స్ సభ్యులు బోగా వెంకటసుబ్బయ్య, గంగాధర్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైస్సార్ సీపీ నాయకులమీద దాడి అమానుషం

కాశినాయన ఆగష్టు 7 ప్రభాతవార్త.



పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులమీద దాడి అమానుషం అన్నారు. రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి విలేఖర్లతో మాట్లాడుతూ జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ గూండాలు వైయస్సార్సీపీ నాయకుల మీద దాడులకు తెగబడ్డారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ఖాళీగా ఉన్నా వాటికి ఎన్నికలు నిర్వహించకుండా కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడమే ధ్యేయంగా చంద్రబాబు ఏరికోరి కడప జిల్లాలో రెండు జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చారు. పులివెందులలో గెలిచామని ప్రచారం చేసుకోవడానికి చంద్రబాబు అనుక్షణం అలజడి సృష్టిస్తున్నారు. దాదాపు 30 కార్లతో మా నాయకుల కారును వెంబడించి ధ్వంసం చేసి, వారిని కారు నుంచి బయటకు లాగి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాముల మీద కత్తులు, కర్రలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారు. మేమే ఆస్పత్రిలో చేర్చామని చెప్పుకుంటున్న పోలీసులను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా... ఎన్నికలను టీడీపీ నాయకులు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో పోలీసులకు తెలియదా? మా నాయకుల మీద దాడులకు తెగబడతారని, ప్రచారానికి వచ్చిన వైయస్సార్సీపీ నాయకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులది కాదా? ఊరూరా షాడో పార్టీలు పెట్టలేదా? వారు ఏం చేస్తున్నారు?..

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం




ఓబులవారిపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త
ప్రజా సంక్షేమమే కూటమిప్రభుత్వం ఆశయం అని రైల్వేకోడూరు శాసనసభ్యులు. ప్రభుత్వ విప్పు ప్రభుత్వ విప్పు ఆరవ శ్రీధర్ అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చీరల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే శ్రీధర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాప్రతినిధులు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అన్ని గ్రామాలలోనూ మౌలిక వసతులు కల్పించి ప్రజల అవసరాలు తీర్చేందుకు అధికారులు సహకరిస్తున్నారన్నారు. అనంతరం ఎంపీడీవో మల్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా తాగునీటి సమస్య లేకుండా ఆసుపత్రిలో పలు సమస్యలు పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఉపాధి హామీ పనులు తీరు మెరుగుపడాలన్నారు. అయినప్పటికీ కొంతమంది సర్పంచులు మరి కొంతమంది ఎంపిటీసీలు గైర్ హాజరయ్యారని తెలుస్తోంది ఏది ఏమైనా నామమాత్రంగా తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం జరిగిందని విమర్శలు లేకపోలేదు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డి ఈ బాల నరసింహులు కిరణ్ కుమార్ ఓబులేసు డిప్యూటీ తాసిల్దార్ సుమని మండల ఉపాధ్యక్షులు గౌరీ శంకర్‌రాజు అన్ని ఐసిడిఎస్ అధికారులు విద్యాశాఖ అధికారులు హౌసింగ్ అధికారులు ఉపాధి హామీ అధికారులు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల ఆరోగ్యంతోనే దేశానికి సౌభాగ్యం

పీలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ఎంపీడీఓ శివశంకర్

బాలల ఆరోగ్యంతోనే దేశ సౌభాగ్యం ముడిపడి ఉందని పీలేరు ఎంపిడిఓ శివశంకర్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి ఎన్.డి.డి టాస్క్‌ఫోర్స్ సమావేషాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ 400 యంజి మాత్రను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవడానికి అందరం బాధ్యత వహిద్దామన్నారు. ఆల్బెండజోల్ వాడడం వల్ల నులిపురుగుల నివారణ జరిగి విద్యార్థి మంచి తెలివితేటలతో చదువులో రాణించే అవకాశం ఉందని ఎంపిడిఓ వివరించారు. తలుపుల, రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాధామాధవి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ మంగళవారం, ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రాలను సరఫరా చేయనున్నారని తెలిపారు. వీటిని ప్రతి 01 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనకు వినియోగించాలని సూచించారు. ఈ మాత్రలను అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల వవయస్సును అనుసరించి తగిన మోతాదులో ఇవ్వబడుతుందని, పిల్లలందరూ ఈ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కార్యక్రమ ప్రచారంలో భాగంగా వారు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాధామాధవి, సిహెచ్ఓ సరస్వతి, డిప్యూటీ హెచ్ఇఓలు కొండయ్య, కృష్ణమ్మ, పర్యవేక్షకులు చిన్నప్ప, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు అక్కాయమ్మ, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం

పులివెందుల ,ఆగస్ట్ 7, ప్రభాతవార్త:



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో వైకాపా ప్రచార జోరు ఊపందుకుంది. గురువారం మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లెలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డిలు వైకాపా అభ్యర్థి తుమ్మలూరు హేమంత్ రెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత ఐదేండ్ల జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు గురించి ప్రజలకు వివరిస్తూ అభివృద్ధికి పాటు పడే వైకాపా అభ్యర్థిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు ప్రచారం నిర్వహించడానికి గ్రామానికి విచ్చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిలను గ్రామనాయకులు బలరామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి మరియు వందలాదిమంది మండల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గెలుపు కోసం కృషి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**ఒంటిమిట్ట . ఆగస్టు. 07(ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఏపీ టూరిజం హరిత హోటల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండల స్థాయి త్రిముక కార్యకర్తలు నాయకులు సాదర ఆహ్వాన పలికారు. అనంతరం మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్న ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానానికి దేశం పార్టీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి పోటీ చేయుచున్నాడని కావున అభ్యర్థిని త్రిముఖ పార్టీల నాయకులు కార్యకర్తలు అందరూ కచ్చితంగా గెలిపించుకోవాలని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒంటిమిట్ట మండలంలో పసుపుపచ్చ జండా కచ్చితంగా ఎగరాలన్నారు. ఒంటిమిట్ట మండలానికి సేవకుడు మండలాభివృద్ధి కావాలా? లేక కబ్జాదారుడు దోపిడీదారుడు కావాలా? అంటూ సమావేశంలో మండల ప్రజానీకానికి తెలపడం జరిగింది. తెలుగుదేశం పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా సంక్షేమ పథకాలతో సమృద్ధిగా ప్రజా జీవనం సాగుతోందని ఆ పాలనను దృష్టిలో ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నాడు. గతంలో వైసీపీ పరిపాలనలో లంచగొండితనం, భూ కబ్జాలు, దోపిడీతనం, దుర్మార్గం విలయ తాండవం చేయడం కళ్ళకు కట్టినట్లు కనిపించిందని ఒకసారి చేసిన పొరపాటు మరలా చేయకూడదని మండల ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. వైసిపి అభ్యర్థికి ఓటు వేసినచో ఏమి ఉపయోగం ఉండదని మరిన్ని కోట్లు రూపాయలు, భూములు దురాక్రమణ చేసి తన ఖాతాలోకి వేసుకుంటాడని గతంలో చేసిన దోపిడీలు, భూకబ్జాలు మండల ప్రజలకు తెలుసునన్నాడు. కావున మండల ప్రజలు ఓటు వేసేటప్పుడు అన్ని ఆలోచన చేసుకుని ఓటు వేయాల్సిన ఆవశ్యకత కచ్చితంగా ఉందన్నాడు. తెలుగుదేశం పార్టీ నుంచి సమరానికి దిగిన అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా పునాదులను పదిలంగా ఉంచాలన్నాడు. ఒంటిమిట్ట మండలానికి ప్రభుత్వం నుంచి ఎక్కువగా నిధులు వచ్చే అవకాశం ఉందని ఆ అవకాశాన్ని చేతులారా చేజార్చుకోవద్దని తెలియజేశాడు. అమోఘమైన పురాతన చరిత్ర కలిగి ఉన్న ఏకశిలా నగరం ఒంటిమిట్టను ఆంధ్ర భద్రాద్రిగా సిఫార్సు చేసింది, మండల ప్రజానీకం రైతాంగం పాడి పంటలతో సమృద్ధిగా ఉండేందుకు శ్రీరామ ఎత్తిపోతల ద్వారా కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ఒంటిమిట్ట చెరువుకు సోమశిల వెనుక జనాలను తెప్పించేందుకు కృషి చేసింది నారా. చంద్రబాబు నాయుడు అని మర్చిపోవద్దని భవిష్యత్తులో ఒంటిమిట్ట మండలము ఎంతో పురోభివృద్ధి ఉంటుందని అవన్నీ గుర్తుపెట్టుకుని సైకిల్ గుర్తుకు కచ్చితంగా ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలంటూ సమావేశంలో మండల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి. జగన్మోహన్ రాజు, షాప్ చైర్మన్ రవి నాయుడు, ఖాదీ చైర్మన్ కేకే నాయుడు, చిట్టిబాబు, వాహిద్ హుస్సేన్, శ్రీనివాసరాజు, ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి, మండల స్థాయి కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.



## అనధికార ప్లాట్లపై చర్యలు తీసుకోండి

### చైర్మెన్, డైరెక్టర్లకు బివైఎస్ నాయకులు వినతి

**మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

మదనపల్లె రూరల్ మండలం మొలకలదిన్నె వద్ద ఏపిఐఐసి ఇండస్ట్రియల్ ప్లాట్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్లకు ఫిర్యాదు చేశారు. గురువారం ఆయన ఏపిఐఐసి చైర్మెన్ మంతెన రామరాజు, మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్ కిషోర్ ఐఏఎస్‌లను ప్రధాన కార్యాలయంలో కలిసి ఏపిఐఐసి ప్లాట్ల అవకతవకలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భగా పునిత్ మాట్లాడుతూ ఇండస్ట్రీయల్ ప్లాట్ల కేటాయింపులో సంబంధిత జోనల్ మేనేజర్, అధికారులు అవినీతికి పాల్పడి నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ప్రక్రియను పాటించకుండా, మొదటల్లో కేటాయించిన క్యాటగిరి రిజర్వేషన్లు కూడా మార్చివేసి అర్జీదారులకు మోసం చేశారన్నారు. ప్రక్రియ ప్రకారం అర్హత కలిగిన వారికి కాకుండా ముడుపులు చెల్లించిన యజమాన్యాలకు ప్లాట్లు కేటాయించారన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ యువత, నిరుద్యోగుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలగచేశారన్నారు. ఏపిఐఐసి చైర్మెన్, డైరెక్టర్లు స్పందించి కేటాయించిన ప్లాట్లపై విచారణ కమిటి నియమించి అనధికారులకు కేటాయించిన ప్లాట్లును రద్దు చేసి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు జిలాని, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



## గురువారం కురిసిన భారీ వర్షం..

### అంగన్వాడీ సెంటర్ లోకి వెళ్లిన డ్రైనేజీ నీరు
### తడిసి పోయిన పాలు, బియ్యం

**వేంపల్లె: ఆగష్టు 07 (ప్రభాత వార్త):**

వేంపల్లెలో గురువారం తెల్లవారుజామున భారీగా వర్షం కురిసింది. దీంతో పలు వీధులు జలమయం అయ్యాయి. గాంధీ రోడ్డులోని అర్ధకేజీ వీధిలో ఉన్న డ్రెయినేజీ కాలువ పూడి పోవడంతో డ్రెయినేజీ నీరు, వర్షపు నీరు అంతా అంగన్వాడీ సెంటర్ లోకి దూరి మోకాళ్ల లోతు నీరు చేరింది. దీంతో పిల్లల కోసం, గర్భిణిల కోసం పెట్టిన బియ్యం, పాలు, కందిపప్పు నీటిలో తడిసి పోయాయి . దీంతో అ ప్రాంతంలో ఉన్న ప్రజలు స్పందించి అంగన్వాడీలో ఉన్న బియ్యం, కందిపప్పు, పాలను బయటికి తీశారు. పలు చోట్ల డ్రెయినేజీ కాలువలు అన్ని మూసి పోవడంతో మురుగు నీరు అంతా రోడ్ల పైకి చేరి జలమయం అయ్యాయి. అంగన్వాడీలో ఉన్న బియ్యం, పాలు, కందిపప్పు నీటిలో మునిగి పోయినట్లు అంగన్వాడీ టీచర్ శైలజ వాపోయారు.



## డిప్యూటీ పారామెడికల్ అధికారి శంభూ ప్రసాద్

**బద్వేలు, ఆగస్టు 07 ప్రభాతవార్త :**



డిప్యూటీ పారామెడికల్ అధికారి బలపనూరు శంభూ ప్రసాద్ అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి బదిలీపై బద్వేలు రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తొట్టిగా రిపల్లెకు వచ్చారు. ఈయన ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పనిచేశారు. ప్రమోషన్ మీద కడపకు తర్వాత రాయచోటికి బదిలీపై వెళ్లడం జరిగింది. వీరు ప్రధానంగా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో వ్యాధి లక్షణాలు అవగాహన కల్పించడం, చికిత్స ఇప్పించడం, వ్యాధికి సంబంధించిన కార్యకలాపాలు పర్యవేక్షించడం జరుగుతుంది. వీరు బద్వేలు డివిజన్లోని ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ప్రారంభం లోనే గుర్తించి చికిత్స ఇప్పించడం వల్ల అంగవైకల్యం రాకుండా చేయవచ్చునని తెలిపారు. అందువల్ల క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు వ్యాధి లక్షణాలను త్వరిత గతిన గుర్తించి వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించాలని కోరారు.



## తల్లిపాల సంస్కృతిని కాపాడే బాధ్యత మనందరిదీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

**పీలేరు ఆగస్టు 7 ప్రభాతవార్త :**

తల్లిపాల సంస్కృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తలుపుల, రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లకు "తల్లిపాలు మాతా శిశువుకు కలుగు ప్రయోజనాలు" అనే అంశంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే వారికి తల్లి పాలు పట్టేలా సాయం చేయాలన్నదే తల్లిపాల వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. బిడ్డలు బహుళ ప్రయోజకులు కావాలంటే తల్లి నుండి ప్రేమతో కూడిన స్పర్శ, పలకరింపు, అన్నిటికిమించి పుట్టిన గంటలోపు అమ్మపాల అవస్యతను ప్రతి కాబోయే అమ్మకి తెలియాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. పిల్లల ఆకలి సంకేతాలను గుర్తించే నైపుణ్యం తల్లులకు వివరించడమే కాకుండా పోత పాల వల్ల బిడ్డలకు కలిగే నష్టాలను వివరించారు. అలాగే తల్లిపాలు బలవర్తకమైనవి, పోషకాల లభ్యత, వ్యాధుల నుండి రక్షణ, రోగనిరోధకతను పెంచడం, ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ, మొదలగు అంశాల గురించి వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సరస్వతి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివయ్య, తలుపుల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, రేగళ్ళు పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ రాధామాధవి, తలుపుల, అరె గళ్ళు ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశ, అంగన్వాడీల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగ సంయుక్త కార్యదర్శిగా షేక్ షాకీర్ నియామకం



**పీలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన షేక్ షాకీర్ ని పార్టీ "రాష్ట్ర మైనారిటీ విభాగ సంయుక్త కార్యదర్శి" గా నియమించినట్లు వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నుండి అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా షేక్ షాకీర్ మాట్లాడుతూ తనకు ఈ అరుదైన అవకాశం లభించేందుకు సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, అలాగే వైయస్ఆర్సీపీ యువ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కొత్త పదవికి న్యాయం చేయడమే కాకుండా, పార్టీ బలోపేతానికి తన పూర్తి శక్తిని వినియోగిస్తానని, పార్టీ నిత్యాభివృద్ధిలో భాగస్వామిగా నిలవాలని తపనతో పనిచేస్తానని షేక్ షాకీర్ స్పష్టం చేశారు. షేక్ షాకీర్ గతంలోనూ వైయస్ఆర్సీపీ పార్టీలో అనేక కీలక హోదాల్లో సేవలు అందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్ఆర్సీపీ మైనారిటీ యువజన విభాగం అధ్యక్షుడుగా, ఆంధ్రప్రదేశ్ టూరిజం – అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా పనిచేశారు. పెద్దిరెడ్డి కుటుంబానికి విధేయతతో సేవలందిస్తూ, వారి నమ్మకాన్ని చూరగొన్న షేక్ షాకీర్, స్థానికంగా తమ నాయకత్వ నైపుణ్యం, సామాజిక సేవా తత్పరతతో మంచి గుర్తింపు పొందారు. షేక్ షాకీర్ రాష్ట్ర స్థాయి పదవికి ఎంపికవడం పట్ల, పార్టీ శ్రేణుల నుంచి, మిత్రులు, అనుచరుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## తల్లిపాల యొక్క ప్రాముఖ్యత..



**సుండుపల్లె, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం నందు తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా ప్రతి అంగన్వాడీ సెంటర్ నందు ఉత్సవాలు జరుపుకునే భాగంలో వడ్లపల్లి అంగన్వాడి సెంటర్ నందు 7 వ తేదీ తల్లిపాల ఉత్సవాలు జరుపుకున్నామని అంగన్వాడి వర్కర్ కొండమ్మ తెలియజేశారు. కొం డమ్మ మాట్లాడుతూ తల్లిపాలు వల్ల ఎన్ని ఆరోగ్యలక్షణాలు ఉన్నాయని, తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివని కనుకనే ప్రతి చిన్నబిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, ప్యాకెట్ పాలు ఇవ్వకూడదని తెలియజేశారు.ప్యాకెట్ పాలు చిన్న బిడ్డలకు ఇవ్వడం వలన ఎన్నో అనారోగ్యాలకు గురి అవుతారన్నారు డబ్బా పాలు వాడడం వలన సరియైన శుభ్రత లేకుండా వాడితే వాంతులు, వీరేచనాలు వస్తాయన్నారు. బిడ్డ పుట్టిన అర్ధగంటకు పాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, అలాగే బిడ్డ సరక్షితంగా, ఆరోగ్యంగా వుంటారన్నారు. అంగన్వాడి సెంటర్ లో ఇస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం వలన వంటలు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ భీమ్లా నాయక్, తిమ్మసముద్రం అంగన్వాడీ ఓబులమ్మ, ఆయా సువర్ణ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు నూలివీడు విద్యార్థులు ఎంపిక

**గాలివీడు, ఆగస్టు 7(ప్రభాతవార్త):**

జిల్లా స్థాయి స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ పేరెడ్‌కు ఎంపికైనట్లు పాఠశాల స్కౌట్ మాస్టర్ కరకోటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం రాయచోటిలో కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించే స్వతంత్ర వేడుకలకు 9 మంది రైడ్స్ మరియు గైడ్స్, 7 మంది స్కౌట్స్ ఎంపికయ్యారన్నారు. గతంలో కూడా ఇదే పాఠశాల విద్యార్థులు పలు మార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పలువురు స్కౌట్స్, గైడ్స్ పేరెడ్ నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.






## చేనేతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. అంతర్జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణం నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు చేనేతలు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జెండాఊపి చేనేత కార్మికుల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేతల సంక్షేమం కోసం ప్రభుత్వం చేనేత కుటుంబాలకు గానూ చేతిమగ్గాల వారికి 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, పవర్‌లూమ్స్ వారికి 500యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అదే విధంగా పవర్‌లూమ్స్ నుంచి నేసే వస్త్రాలకు జిఎస్‌టి కూడా ప్రభుత్వమే భరించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత సంక్షేమ నిధి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తొందన్నారు. నీరుగట్టువారిపల్లె చేనేత వస్త్రాలకు దేశంలో బ్రాండెడ్ పేరు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నీలకంఠ, టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు, బండి సిద్దప్ప, రాగినేని రఘుపతినాయుడు, షంషీర్, జేసిబి వేణు, జేసిబి మధు, సుధాకర్, జీవి.నాయుడు, చేనేత కార్మిక నాయకులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే పట్టణంలోని 7వ వార్డు శివాజీనగర్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# అనుమతిలేకుండా ర్యాలీ పై పోలీసుల పంజా

### ఎంపీ అవినాష్ తో పాటు 150 మంది పై కేసు నమోదు... ఘర్షణ కేసులో ఇరు వర్గాల పై కేసు నమోదు

**పులివెందుల , ఆగస్ట్ 7 , ప్రభాత వార్త:**

పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలు రాజకీయ పార్టీల మధ్య ఈటెక్కిస్తున్నది. టిడిపి, వైసిపి ఇరు పార్టీల నాయకులపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగింది. వరసగా నాలుగు రోజుల పాటు చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో పోలీసులు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణలో తెదేపాకు చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేశారనే పిర్యాదు మేరకు వైకాపా నేతలు వేల్పుల రామలింగారెడ్డి, హేమాద్రి తో సహా 50 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఇదే గ్రామంలో వైకాపా నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ఫిర్యాదు మేరకు తెదేపా నాయకులు జయభారత్ రెడ్డి, శ్రీనాద్ రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 6 తేదీన పులివెందుల వైకాపా క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యర్యంలో భారీ సంఖ్యలో ర్యాలీ చేయడానికి అనుమతి తీసుకోలేదనే కారణంతో ఎంపీడీవో కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎంపీ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డితో సహా 150 మంది వైకాపా నాయకులపై పులివెందుల పోలీసులు ఎన్నికల ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేశారు. ఇటీవల వైకాపా నుంచి తెదేపాలో చేరిన విశ్వనాథెడ్డి ని ఫోన్ లో బెదిరించాలని విశ్వనాథ్ రెడ్డి ఫిర్యాదుతో వైకాపాకు చెందిన వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డితోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి కి చెందిన గంగాధర్ రెడ్డిపై కేసులు నమోదు చేశారు. మొత్తానికి ఉప ఎన్నికలు పులివెందులలో ఎప్పుడు లేని విధంగా టిడిపి, వైసిపి మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్నాయని చెప్పవచ్చు. ఈ సంఘటనలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.



# నేడు శ్రీ వరలక్ష్మీ వ్రతం..!

### - శుభాల సమాహారం.. పరమ పవిత్రం..!

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**

సనాతన ధర్మంలో చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఎంతో పవిత్రత కలిగినటువంటిది శ్రావణమాసం. తెలుగు సంవత్సరాల్లో ఐదవ నెల శ్రావణమాసం శ్రీ వరలక్ష్మీ వ్రతాల సమ్మేళనంగా చెప్పవచ్చు. హిందూ స ంప్రదాయంలో శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైనది. అం దువల్లే శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించే పవిత్రమైన రోజు. ఈ మాసంలో శుక్లప క్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీవ్రతంగా జరుపుకోవడం ఆచారం. ఈ రోజున స్త్రీలు వరలక్ష్మీవ్రతం చేస్తారు. శ్రీ వరలక్ష్మీవ్రతం శుభాల సమాహారంగా, పరమ పవిత్రంగా భావిస్తారు. శ్రీ వరలక్ష్మీదేవిని పూజించి, ఉపవాసం ఉండి, దీపాలు వెలిగించి, కొత్తబట్టలు ధరించి నైవేద్యాలు సమ ర్పిస్తారు. ఈ వ్రతం చేయడం వలన శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుం దని, సంపద, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్ముతారు. శ్రీ వరలక్ష్మీవ్రతం పూజా విధానం క్లుప్తంగా పరిశీలిస్తే ముందుగా ఇంటిని శుభ్రం చేసుకొని పసుపు, కుంకుమలతో ముగ్గులు వేసి, ఒక పీటపై కలిశాన్ని ఉంచి దానిపై శ్రీ వరలక్ష్మీదేవి విగ్రహాన్ని లేదా చిత్రాన్ని ఉంచుతారు. దేవికి కుంకు మ, పసుపు, పూల దండలు సమర్పించి, దీపాలు వెలిగించి షోధసోపచార, అభిషేక తదితర పూజలతో పాటు శ్రీ వరలక్ష్మీవ్రత కథను చదివి అనంతరం హారతిచ్చి ప్రసాదం స్వీకరిస్తారు. శ్రావణమాసాన్ని పరమ పవిత్ర మాసంగా.. శుభ మాసంగా భావించడం ఆనవాయితీగా వస్తుంది. శుభ కార్యాలు ఈ మా సంలోనే నిర్వహించేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు. శ్రావణంలో చేప ట్టే ఏలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటుంటారు పండితులు. శ్రీ వరలక్ష్మీ వ్రతాలను చాలామంది తమ ఇళ్ళలోనే పూజా మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకొని దానికి శ్రీ మహాలక్ష్మీదేవి ప్రతిమతో అలంకరించి, దీపం వెలిగించి, ఆవాహన చేసి శ్రీ వరలక్ష్మీ వ్రతం కథ చదివి, పిండి వంటలతో నైవేద్యం పెట్టి ఆధ్యాత్మికానందంతో కనువిందు చేసేలా అమ్మవారి అలంకారంను రూపొందించి మరీ శ్రీ వరలక్ష్మీదేవి వ్రతాలు నిర్వహించడం ఒక హిందూ సంప్రదాయంగా వస్తున్న ఆనవాయితీ. తరువాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారుచేసి పూజ చేస్తారు. శ్రీ వరలక్ష్మీ వ్రతం నాడు వ్రతం చేసుకోలేనివారు ఈ మాసంలోనే వచ్చే మూడు, నాలుగు శుక్రవారాల్లో కూడా జరుపుకుంటుంటారు. ఈ వ్రతాన్ని స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం, మాంగళ్య బలాన్ని వివరించినట్టు ప్రసిద్ధి. ఆదే విధంగా ఈ మాసంలోనే మంగళవారం నాడు మంగళ గౌరీ వ్రతం కూడా చాలా మంది పాటిస్తారు. దీన్ని శ్రావణ మంగళవార వ్రతమని, మంగళ గౌరీ నోము అని వివిధరకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారదుడు సావిత్రికి, శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లైనవారు ఆచరిస్తుంటారు. వివాహమైన తరువాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలని శాస్త్రం చెబుతుంది. శ్రావణ మాస మహత్యాన్ని స్కాంద పురాణంలో చక్కగా వివరించారు. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మీదేవి వ్రతాలు, పూజలతో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. కొన్ని ఇళ్లల్లో నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం భగవన్నామస్మరణతో మార్మోగుతాయి. చాలామంది మాంస భక్షణ కూడా ఈ మాసంలో చేయరు. ఈ మాసంలో ఎన్మో మంచి రోజులు, విశిష్ట పండుగలు కూడా వస్తాయి. ఈ మాసంలో వచ్చే శుద్ధ విదియనాడు అన్నవరంలో శ్రీ సత్యనారాయణస్వామివారి జయంతిని, శుద్ధ చతుర్థినాడు నాగుల చవితిని, శుద్ధ ఏకాదశి నాడు పుత్ర ఏకాదశిని, పూర్ణిమ నాడు రాఖీ పౌర్ణమిని, హయగ్రీవ స్వామి జయంతిని, శ్రావణ బహుళ అష్టమి నాడు కృష్ణాష్టమిని, బహుళ చతుర్దశి నాడు మాస శివ రాత్రి తదితర పండుగలు జరుపుకోవడం కూడా ఆచారంగా వస్తుంది. ఈ నెలలో వచ్చే శ్రావణ పౌర్ణమిని రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర, సోదరీ బంధానికి సూచికగా రక్షాబంధనంగా జరుపుకుంటుంటారు. అంతేకాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ, వేదభ్యాసాన్ని ప్రారంభించడం కూడా చేస్తుంటారు. కృష్ణాష్టమి నాడు గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత.



**శ్రీ మహాలక్ష్మీదేవికి..శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం**

వర్షరుతువులో వచ్చే శ్రావణమాసం త్రిమూర్తుల్లో స్థితికారుడు, దుష్ట శిక్షకుడు, శిష్ట రక్షకుడు అయిన శ్రీ మహావిష్ణువుకు, ఆయన దేవేరి అయిన శ్రీ మహాలక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైన మాసంగా శ్రావణమాసంను చెపుతారు. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్ద లు చెబుతారు. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం, అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవ కార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. ఈ మాసం శివపూజకు కూడా విశిష్టమైనదిగా చెబుతారు. ముఖ్యంగా భగవదారాధనలో శి వకేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. కనుకనే ఈ మాసంలో కూడా సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళల్లో స్వామివారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయన్నది శాస్త్ర వచ నంగా చెప్పబడింది. వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేనురోజులు ఎంతో విశేషమైన రోజులని, ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందన్నది ఇతిహాసం. ఎన్నో విశిష్టలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు, పూజలు, వ్రతాలు, నియమాలు తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని పండితులంటారు.

## రికార్డులను పరిశీలించిన డీఎల్‌పీఓ

**దువ్వూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన వివిధ రకాల రికార్డులను డీఎల్‌పిఓ తిమ్మక్క గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సంధర్భంగా గ్రామ పంచాయితీలో ఇంటి, నీటి పన్ను వసూళ్లు ఎంత మేర వసూళు అయ్యాయి, ఇంకా ఎందుకు వసూలు చేయలేదు అనే విశయాలపై సిబ్బందితో చర్చించారు. అలాగే గ్రామ పంచాయతీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే విశయాన్ని కూడ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇళ్ల యజమానులు, నీటి, ఇంటి పన్ను చెల్లిస్తే పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయవచ్చు అన్నారు. ఎక్కువ బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలన్నారు. అలాగే పలు వీధులలో పర్యటించి పారిశుధ్య చర్యలను తనిఖీ చేశారు. ఇంకా మెరుగ్గా పారిశుధ్యాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, ఈఓపిఆర్డి హరికృష్ణ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

